# 5.లోహనిష్కర్షణలో సాధారణ సూత్రాలు

## ముఖ్యాంశాలు

**1.** లోహశాస్త్రం నందు లోహములను వివిధ పద్ధతులలో వాటి యొక్క సహజ వనరుల నుండి మానవాళికి ఉపయోగపడే పదార్థాలుగా మార్చుట గురించి వివరించబడును.
**లోహనిష్కర్షణ:** ధాతువుల నుండి వాణిజ్యపరంగా లోహాలను లాభసాటిగా నిష్కర్షించి వేరు చేసే పద్ధతిని లోహ నిష్కర్షణ అని అంటారు.

---

**2.** **ఖనిజము:** సాధారణముగా భూమి పొరలలో సహజంగా లభించే రసాయన పదార్థములను ఖనిజం అంటారు. ఇవి గనుల తవ్వకాలలో లభించును.
**ఉదా:**అల్యూమినియం యొక్క ఖనిజం బంక మట్టి.

---

**3.** **ధాతువు లేదా ముడి ఖనిజం:** ప్రకృతిలో లభించే లోహము యొక్క సమ్మేళన రూపము. దీని నుండి లోహంను తక్కువ ఖర్చుతో వేరు చేయవచ్చును.
**ఉదా :** అల్యూమినియం యొక్క ధాతువు బాక్సైట్
**గమనిక:** ధాతువులన్ని ఖనిజాలే కాని ఖనిజాలు అన్ని ధాతువులు కాదు.

---

**4.** **గాంగ్:** ఏ ధాతువైనా ఎల్లప్పుడు ఇసుకరాళ్ళు, మొదలైన విలువలేని మలినాలలో కలిసి ఉండును. ఈ విధమైన చౌకబారు మలినములను గాంగ్ అంటారు.

---

**5.** **ధాతువును శుద్ధిచేయుట (లేక) ముడి ఖనిజ సాంద్రీకరణ:** లోహధాతువు నుండి గాంగ్‌ను తొలగించుటను శుద్ధి చేయుట లేక ముడి ఖనిజ సాంద్రీకరణ అంటారు.

---

**6.** **ద్రవకారి:** ధాతువు నుండి గాంగ్‌ను తొలగించుట కష్టము. కారణము ఇవి ఒకదానిలో ఒకటి పూర్తిగా కలిసి ఉండును. ఈ గాంగ్‌ను తొలగించుటకు వేరొక రసాయన పదార్థాన్ని కలుపుదురు. ఈ అదనంగా కలిపే పదార్థాన్ని ద్రవకారి అంటారు.ఇది గాంగ్‌తో కలిసిపోయి కరిగిపోయేటటువంటి ఉత్పన్నంను ఏర్పరుచును.

---

**7.** **లోహమలినము:** ద్రవకారి, గాంగ్‌తో కలిసి ఏర్పరిచిన మిశ్రమణీయ ద్రావణంను లోహమలినం అంటారు. ఈ లోహ మలినాన్ని సులభంగా ధాతువు నుండి వేరుచేయవచ్చును.

గ్యాంగ్ + ద్రవకారి ⟶ లోహమలినము

---

**8.0** **లోహనిష్కర్షణ:** ధాతువు నుండి లోహంను వేరు చేయుటలో మూడు ముఖ్యమైన దశలు కలవు.

1. ఖనిజ సాంద్రీకరణ
2. ముడి లోహ సంగ్రహణం
3. లోహంను శుద్ధిచేయుట

---

**8.1** **ఖనిజ సాంద్రీకరణ:** లోహ ధాతువు నుండి గాంగ్‌ను వేరు చేయుటకు ధాతువును ఘాడత చెందించుట అంటారు. దీనిని వేరేవేరు పద్ధతులలో చేయుదురు.

1. చేతిలో ఏరివేయుట
2. గురుత్వ లక్షణాధార సాంద్రీకరణ పద్ధతి
3. ద్రవీకరణము
4. ప్లవన ప్రక్రియ
5. విద్యుదయస్కాంత పద్ధతి

---

**8.2** **ముడిలోహ సంగ్రహణము:** ఇందులో ధాతువు నుండి లోహము ఏర్పడును. ఇందులోని పద్ధతులు

1. భర్జనము
2. భస్మీకరణము
3. ప్రగలనము
4. నీటిలో కడుగుట
5. క్షయకరణం
6. ప్రత్యేక పద్ధతులు

---

**8.3** **లోహ శోధనం:** లోహ నిష్కర్షణ పద్ధతులలో లభించిన లోహము మొదట మలినాలను కలిగి ఉండును. ఈ మలినాలు వేరొక లోహం లేదా ద్రవకారి కల్గి ఉండవచ్చును. ఈ విధమైన లోహములను ఈ క్రింది పద్ధతులలో ఏదేని ఒక పద్ధతి ద్వారా శుద్ధిచేయుదురు.

1. మూసవిధి
2. స్వేదనము
3. పోలింగ్
4. విద్యుత్ విశ్లేషణ
5. కప్యులేషన్
6. మండల శోధనము

BABY BULLET-Q